# విడాకులు

## శ్రీ ఆకుండి నారాయణమూర్తి

కామాక్షమ్మ కోడలు 'కామిని' చెవిటిదనే విషయం చాలా త్వరలోనే గ్రహించేసేరా ఊళ్లో వాళ్లు!—ముచ్చటగా కబుర్లు చెప్పుకొంటూ విమర్శించటానికి తగిన విషయం దొరికింది వాళ్లకి. ఎవరో ఒకళ్లకి విమర్శిస్తూ ఉండడం ఈ లోకుల లక్షణం కాబోలు మరి! చాలా మంది విమర్శకులు బయలుదేరేరు—"ఏదో తమ పిల్లకి అనువుండబట్టే ఆ మూగాడికిచ్చేసేరు రామయ్యగారు. లేకపోతే చూస్తూ చూస్తూ మూగాడికిచ్చేస్తారా మరి!" అని తర్కిస్తూ విమర్శించేరు కొందరు—

"నా కూతుర్ని ఇవ్వమని మొదట అడిగింది కామాక్షమ్మ!...వాడిని కప్పెట్టేటంతటి డబ్బు ఉన్నప్పటికీ చూస్తూ చూస్తూ పండంటి నా కూతుర్ని ఆ మూగాడికెలా ఇచ్చేయడం?!—పోనీ ఆ రామయ్య కూతురిలాగ అనువేమన్నా ఉందేమిటి నా కూతురికి, వాడికిచ్చేయడానికి!" అని, తన కూతురికి ఏ అనువూ లేకపోయినందుకు మురిసిపోతూ గర్వంతో అందో ఇల్లాలు—

"పాపం! తన కొడుకికి ఓ చక్కని చుక్కను కట్టిపెట్టాలని మహా ఉబలాటపడింది ఆ ఇల్లాలు!—కానీ ఆఖరికి ఓ చెవిటిదాన్ని అంటగట్టింది. అంతకన్నా శుద్ధమయిన పిల్లను ఎవరిచ్చేస్తారు మహా మూగాడికి—ఆమె చెవిటిదని తెలియనప్పుడు 'అందమయిన పిల్లే!' అని అన్న ఆ గొంతు, ఆమె చెవిటిదని తెలియగానే ఆమె అందానికే మహా లోపం వచ్చిందనే ధోరణిలో మాట్లాడిందా గొంతు.

"చెవిటిదయిపోయిందిగానీ ఇదీ మరో మూగిదే అయి ఉంటే మహా గమ్మత్తుగా ఉండేదా దాంపత్యం!" అని నవ్వుకోడం మొదలెట్టేరు కొందరు.

మొత్తానికి ఆ మూగీ, చెవిటీ వాళ్ల దాంపత్యం లోకానికి నవ్వుకోడానికీ—విమర్శించుకోడానికీ తగినంత విషయం అయింది. వాళ్లలా ఎందుకు విమర్శిస్తూ నవ్వుతూ ఉంటారో వాళ్లనడిగితే వాళ్లూ చెప్పలేరు.—కానీ విమర్శించడం మాత్రం మానరు.

ఈ విమర్శలూ, ఎటకారాలూ, నవ్వులూ కామాక్షమ్మ హృదయంలోకి సూటిగా ములుకుల్లాగా గుచ్చుకుపోయేయి. కన్నీటి స్రవంతికి అడ్డంగా పైట చెంగు పెట్టుకుంది. తన జీవితంలో ఇంకా ఎంత లోతు అగాధాలు ఉన్నాయో ఆమె కర్థం కాలేదు—అప్పట్లో తన చిన్ని రామాన్ని చూచి భర్త గతించిన దుఃఖాన్ని విస్మరించిందామె. కానీ, తన కొడుకు ఓ మూగివాడవుతాడని అప్పట్లో ఆమె ఏ కోశాన్నీ అనుకోలేదు!—మానవునకుండే కలిగే హంగులలో ఏ ఒక్కటి లోపించినా తోటి మానవులు ఎంత నిరసన భావంతో చూస్తారో ఆమెకప్పుడు అర్థమయింది—

లోకులు రామాన్ని మూగివాడనే నిరసన భావంతో చూచినప్పటికీ ఆ మాతృశ్రీ దృష్టిలో మాత్రం తన కొడుకు చాలాగొప్పవాడుగానే కనిపించేవాడు. కొడుకంటే ఆమెకు వెఱ్ఱి అభిమానం!...బహుశా వాడు మూగివాడు కాకుండా ఉంటే అంత అభిమానం ఉండక పోయేదేమో!—చదవడం వ్రాయడం మాత్రం ప్రయివేటు మాష్టర్ని పెట్టి నేర్పించిందామె.

రామానికి ఇరవైఏళ్ల వయస్సు వచ్చేసరికి కామాక్షమ్మ హృదయం బెంగతో కృంగి కృశించిపోటం మొదలుపెట్టింది... వాడినీ ఓ ఇంటివాడిగా చేసి ఆ కాపురాన్ని చూచి ఆనందించాలని తహతహలాడింది!...

ఆమె కొడుకు మూగివాడయినప్పటికీ రూపసి!... వాడికి ఏ లోపమూ లేని ఓ రూపసీ గుణవంతురాలూ అయిన పిల్లను కట్టిపెట్టాలనే ఉద్దేశ్యం ఆ మాతృశ్రీకి కలగడంలో తప్పులేదేమో!... మంచిస్థితి కురూపులయిన పిల్లలుగల వాళ్లు చాలామంది అడగొచ్చేరు పిల్లనిస్తామని!—అంగ వైకల్యం కలిగి, భౌతికలోపాలుగల పిల్లలను ఇస్తామని చాలామంది గంతులేసేరు:—కానీ ఆ సంబంధాలేవీ ఆమెకు నచ్చేయి కావు. మూగివాడయినా చూడకళ్లుండి, వినచెవులుండీ సౌందర్యానికీ వికృత స్వరూపానికీ గల తేడానూ; మధురమయిన మాటలతో నిర్వచించిన భాషకూ, అవ్యక్తమయిన మూగభాషకూ గల తేడానూ గ్రహించగలిగే తన కొడుక్కి సౌందర్యవతీ, గుణవతీ, అవలక్షణాలు లేనిదీ అయిన పిల్లను వధువుగా చేయాలని కామాక్షమ్మ వాంఛ!...

—ఆఖరికి రామయ్యతో వియ్యానికి అంగీకరించింది. చక్కని రూపంతో ఉన్న 'కామిని' చెవిటిదని వివాహం



పరురాలవడంచేతా ఆ ఒక్క కొడుకే తన కాధారం అవడంచేతా కాబోయే కోడలివిషయంలో ఎంపికలు జరిపింది. అయిపోయినతరువాతగానీ గుర్తించలేకపోయింది కామాక్షమ్మ—చెవుడూ అంటే సాధారణ చెవుడుకాదు!... బ్రహ్మ చెవుడు!!... పుట్టుకతోనే వచ్చిందా చెవుడు. మామూలుగా మానవుల గొంతుకలేవీ వినిపించవామెకు. పెదవులు కదిపి ఏమేమో అంటుంటే మానవుల అరుపులేవీ ఆమెకు వినిపించవు. మానవులు మాట్లాడుతారని మాత్రం ఆమెకు తెలుసు!. ఎంచేతా అంటే తనూ మాట్లాడుతుంది కాబట్టి. తను తన భావాల్ని ఇంకొకళ్ళతో మాటల్లోనే చెపుతుంది. కానీ ఇంకొకళ్లు తనతో చెప్పవలసి వచ్చినపుడు సౌజ్ఞలు చేసి చెప్తేనేగానీ అర్థంకాదు. అంతా సౌజ్ఞల బ్రతుకాయె!—రామం తన భావాలను వ్యక్తంచేయ వలసివచ్చినప్పుడు సౌజ్ఞలు చేస్తాడు. ఒకరు చెప్పిన మాటలను వినగలడు తను!—ఒక విషయం చెప్పవలసి వచ్చినప్పుడు సౌజ్ఞలుచేసి చెప్పాలి కామినికి. ఒకరు చెప్పే మాటలను వినగలిగే శక్తిలే దామెకు!—ఇదీ ఆ భార్యాభర్తలిరువురికీ గల భేదం!—

—పెళ్ళయి అత్తవారింటికి వెళ్లిన రోజునే, కామిని చెవిటిదనే విషయం కామాక్షమ్మకు తెలిసిపోయింది. ఆమె హృదయం భరించలేని అవమానంతో కంపించిపోయింది. కామిని తల్లిదండ్రులను ఎంతగానో తిట్టుకుంది, అలా ఆమె లోపాన్ని చెప్పకుండా దాచివేసినందుకు. ఫలితంగా కామిని మీద ఆమె కెక్కడలేని అసహ్యం, కోపం వచ్చిపడ్డాయి!—పాపం, కామిని ఏంచేసిందని దానిమీద అంత అసహ్యం కోపం ఆమెకు? ఆమె చెవిటిదవడం ఆమె తప్పా?!...

మాటాడలేని కొడుకూ—మాటాడితే వినిపించుకోలేని కోడలూ ఆ ఇంటికి ముఖ్యంగా యజమానులనే విషయం తెల్సుకొనేసరికి ఆమె హృదయం గతుక్కుమంది... ఆమె గుండెలను పిల్చి పిప్పిచేసే ఆవేశం బయలుదేరింది!!... దానికితోడు లోకులు కాకుకూతలు కూస్తున్నారు—విరగబడి నవ్వుతున్నారు— ఇష్టానుసారం విమర్శిస్తున్నారు!—తన సంసారాన్ని చూచేసరికి వాళ్ళకెందుకో విరగబాటో ఆమె కర్థం కాలేదు.

లోకులు అరకంగా విరగబడకపోతే ఆమె అరకమయిన బాధపడకపోయేదేమో!. "చెవిటిది కాబట్టే ఇచ్చేసేరు దీని కొడుక్కి!—లేకపోతే ఈ మూగాడికి ఇచ్చేవారేమిటి?" అని లోకులు అనే మాటలు ఆమె హృదయంలోకి బాగా గుచ్చుకుపోయేయి. ఫలితంగా ఏడుపూ, బాధ, కోపం, ఈర్ష్య అనేవి జనించేయామెలో!—అన్నీ పట్టలేని కోపంగా మారి అమాయకురాలయిన కామినిమీద దాడిచేసినయ్!!...

ఏం చేస్తుందా అమాయకురాలు కామిని!...నోరు కదిపి ఏమేమో తిట్టే అత్తగారి గొంతు ఆమెకు వినిపించ లేదుగానీ, శరీరానికి స్పర్శజ్ఞానం ఉండడంచేత కొట్టిన దెబ్బలకు మాత్రం కన్నీరు కార్చకుండా ఉండలేకపోయేది.

అందరిలాగా తన భావాలను మాటల మూలంగా పైకి వ్యక్తపరచే శక్తి ఆమెభర్తకు లేకపోయినా, చూడడానికి కళ్లూ వినడానికి చెవులూ ఉండడంచేత అనవరతంగా తన భార్య పడుతున్న బాధనిచూచి ఎంతేనా కొద్చుకొనేవాడు. తల్లియొక్క మూర్ఖత్వాన్ని చూచి ఎంతయినా అసహ్యించుకొనేవాడు. తనకు పుట్టుకతోనే వచ్చిన ఆ లోపాలను చూచి లోకులుకూసే కారు కూతలకు ఎంతేనా బాధపడేవాడు!!

ఏదో అర్థంలేని మూగభాషలో తల్లికి నచ్చచెప్పేవాడు కామినిని ఏమీ అనవద్దని! కానీ కొడుకు ఉద్దేశ్యాలను లక్ష్యపెట్టేది కాదు కామాక్షమ్మ. తన కోడలు ఓ చెవిటిది అవడం ఎంతో అవమానంగా తోచిందామెకి ముట్టుక్క!...లోకానికి బుద్ధి వచ్చేలాగా తన కొడుక్కి ఏ లోపమూ లేని మరో మంచి పిల్లను వివాహంచేసి తనసామర్థ్యాన్ని లోకానికి తెలియ పరచుదామనే ఉద్దేశ్యం కలిగిందామెకు. తన కొడుక్కి మంచి లక్షణమయిన పిల్లను ఇచ్చే వాళ్లు లోకంలో లేకపోలేదని లోకానికి విశద పరచుదామని రామానికి రెండో వివాహం చేయ నిశ్చయించింది. మూగివాడయిన తన కొడుకు సలహా అనవసరమనీ, అదీ కాక తన మాట 'రామం' జవదాటడనే నిబ్బరం మీద కొడుకుతో చెప్పకుండానే మరో సంబంధం కోసం ప్రయత్నం చేయడం మొదలు పెట్టింది కామాక్షమ్మ—

కానీ ఏ తప్పూ చేయని భార్య ఉంటూ ఉండగానే ఇంకొకరెవరు పిల్లనివ్వడానికి సాహసిస్తారు?!...అంచేత ఎలా అయినా కామినిమీద తప్పుకల్పించి దానికి విడాకులు కొడుకుచేత ఇప్పించేటట్లు చేద్దామనే ప్రయత్నంలో పడింది కామాక్షమ్మ!—

కామాక్షమ్మ చాలా అసాధ్యురాలు!... తలచుకోవాలేగానీ ఎంతసేపాపని ఆమెకు.. పొరిగింటి వెంకయ్య కొడుకుద్వారా తన పని నెరవేర్చదలచుకుంది!!...

ఇంకేం?! 'గుప్' మంది లోకం!!...

"చెవిటిముండకు ఆ మూగాడు నచ్చేడు కాడు కాబోలు!...వెంకయ్య కొడుకుతో సరసాలకు దిగిందట!" అని లోకం 'చెవిటిదానికి' కొసను 'ముండ' అని చేర్చి యథేచ్ఛగా అనుకోడం మొదలెట్టేరు.

* * *

మూగివాడంటే అయేదేకానీ రామానికి



హృదయం అంటూ ఓటుంది—న్యాయా న్యాయ విచక్షణ చేయగలిగే మానసికశక్తి కూడా ఉంది!...కామిని యొక్క 'హృదయాన్ని పూర్తిగా అర్థం చేసుకున్నది ఒకే ఒకరు!...అతనే రామం!—కామిని శీలాన్ని అతనెన్నడూ శంకించలేదు, శంకించబోడు కూడా. కాని లోకం కోడయి కూస్తున్నది.' అనవసరంగా కామిని కొచ్చిన అపనిందను తలుచుకొని కన్నీరు కార్చడం తప్ప వేరేమీ చేయలేకపోయేడు.

ఆ మూగ హృదయంలో బయలుదేరిన తుపాను లోకులకు గానీ, కనీసం ఆతని తల్లికి గానీ తెలీదు!—...అసలు మొదట్లో కామిని తనకు భార్య అవుతుందనగానే చాలా విచారించేడు. అంత దక్కని చుక్క, మాటాడే శక్తిలేని తనకు భార్యగా ఉండి ఏం సుఖిస్తుందని మొదట అనుకున్నాడు. కానీ ఆమె చెవిటిదని తెలిసిన తరువాత ఎంతగానో సంతోషించేడు. అదంతా తన అదృష్టమే అని అనుకున్నాడు. ఎంచేతా అంటే అందరిలాగే వినగలిగే శక్తి గల భార్యే అయితే తన ఈ మూగభాషను విని అసహ్యించుకోదూ?... తనలాంటి మూగివాడు భర్త అయినందుకు దుఃఖంతో కృంగి కృశించిపోదూ?—చెవిటిదయిపోయింది గనక సరిపోయింది! ...ఒకవేళ మాటాడేశక్తి గలవాడు భర్తయినా ఆమె వినలేదు!... ఈ రకమయిన ఆదర్శ దాంపత్యం లోకానికి నచ్చలేదు గాబోలు మరి!...

అసలు కామిని అంటే రామానికి ఎంతో ప్రేమ! ఆమె ఒక్కక్షణం తన కంటికి దూరం అయేసరికి ఎంతో బాధపడేవాడు. ఉదయం లేచేసరికి ఆమే తనకు ముఖం కడుక్కుందికి నీళ్ళియ్యాలి. ఆమే తనకు కాఫీ తెచ్చి ఇచ్చి, తన ప్రక్కనే కూర్చొని ఆమెకూడా త్రాగాలి. రాత్రి నిద్రపట్టకపోయినప్పుడు తనకు చక్కని కథలు చెప్పాలి!—అంతెందుకు?! కామిని ఒక కామినీదేవతలాగుండేదతని దృష్టిలో!

—కామిని దృష్టిలో అతనూ అలానే ఉండేవాడు!.. రామంయొక్క మూగ భాషనూ, హృదయాన్నీ చక్కగా అర్థం చేసుకొన్న వ్యక్తి ఒక్క కామినే అని చెప్పాలి?... అతనొక్క సౌజ్ఞ చేసేసరికి చటుక్కున అతని భావాన్ని గ్రహించేది. బహుశా ఆమెకు కూడా మూగభాష వచ్చునేమో అన్నట్టుగా ఆతని భావాలను చిటికెలో అర్థం చేసుకుంటుంది. తన భర్త మూగవాడయి ఉండడం తన అదృష్టమే అనుకుందామె!... ఒకవేళ మాట్లాడగల శక్తిగల భర్తే అయి ఉంటే అతను మాట్లాడినవి తనకు వినిపించనప్పుడు, ఎంతగా తనను బాధిస్తాడో ఊహించలేకపోయిందామె!!

ఆ భార్యాభర్తలిద్దరూ ఎంత అన్యోన్యంగా ఉన్నప్పటికీ, అతల్లికి గానీ, లోకానికి గానీ నచ్చలేదు ఆ దాంపత్యం! —'మూగి, చెవిటివాళ్ళ దాంపత్యం' అని చాలా తేలిగా అన్నారు లోకం. ఆ మాటలు కామాక్షమ్మ హృదయంలో ములుకుల్లాగా గ్రుచ్చుకున్నాయి!!...

* * * *

కన్నీరు కారుస్తూ మంచంమీద కూర్చున్నాడు రామం!

"మానవులకు తెలివితేటలుంటాయి. కానీ ఈ పాడుకళ్ళకు ఆ తెలివితేటలేవీ!... ఊరికినే తెగ కారుతున్నాయి కన్నీళ్ళు. నాకళ్ళంట నీరు కారడం సబబు!... కానీ మీకెందుకీ ఏడుపు?!—చక్క మరోపెళ్ళి చేసుకోమని మీ అమ్మగారు చెప్తున్నారుగా!... మీరు నాకెందుకు విడాకులివ్వడానికి సంశయిస్తున్నారు. నేనో పాపిష్టిదాన్నిగా! లోకం అంతా నామీద పగపట్టింది..." అని కామిని ఇంకా ఏమేమో చెపుతూ ఉండగానే రామం ఆమెనోటికి అడ్డంగా చేయిపెట్టి చావురుమని ఏడిచి ఆమెను గట్టిగా కౌగలించుకున్నాడు.

"పాపం మీ అమ్మగారుకూడా ఏడుస్తున్నారు. ఎందుకో తెలుసా?—మీరు నన్ను విడిచిపెట్టకుండా ఇంకా ఏలుకుంటున్నందుకు!—నాశీలం చెడిపోలేదని మీరనుకుంటున్నారేమిటి?—లోకం అంతలా కోడయి కూస్తున్నాదే! నాకూ వెంకయ్యగారి కొడుక్కీ సంబంధం గమత్తుగా అంటగట్టేరే!... అసలు నేను వాడి వేపే ఎన్నడూ చూడక పోయినప్పటికీ, 'కామిని నన్ను ప్రేమించింద'ని ఆ దిక్కుమాలిన వెధవ బాహాటంగానే ప్రచారం చేస్తున్నాడే!—ఆ ప్రచారంమీద మీకు నమ్మకం కలగలేదా?... నేనేం తప్పు చేసేనండీ నామీద అందరూ ఇలా విరచుకు పడుతున్నారు?" అంటూ రామం ఒళ్లో తలపెట్టి వెక్కి వెక్కి ఏడిచింది కామిని.

ఆ రెండు హృదయాలూ ఒక దగ్గర కొట్టు


# శ్రీ అంబాళ్

ఆఫీసరస్ నస్యము




1 తులము టిన్నులలో అన్నిచోట్ల దొరుకును.

శ్రీ అంబాళ్ అండు కంపెనీ,

తపాలుపెట్టె నెం. 8. మదరాసు.

కుపోయి కన్నీటి ప్రవాహంలో తేలిపోయేయి!

రామం కాయితం కలం తీసేడు— "లోకులు అంటున్న మాటలు పూర్తిగా నీకు వినిపించలేదుగానీ, నాయీ పాడు చెవులతో అన్నీ వింటున్నాను. నాకే నోరు ఉంటే వాళ్ళనోళ్లు ఈపాటికి కట్టించేసి ఉందును. హృదయాలను దగ్గరచేసి వేరుచేసే ఈ ప్రయత్నం మా అమ్మదే అని నాకు తెలుసు!... చాలావరకూ ఆమెకు నచ్చచెప్పబోయేను. నేను నచ్చచెప్పబోయే సరికి ఆమె ఏడుపు మొదలెడుతున్నాది... ఇవతల భార్య! —అవతల తల్లి!...ఎవరి ఏడుపు వింటూ ఊరుకోమంటావు?... ఇప్పుడు నేపడుతున్న బాధ నీ కర్థంకాదు, ఇది మరణయాతనను మించిన బాధ!—నేనిప్పుడు చస్తున్నాను కామినీ!—ఎంతో ఆనందంగా గడిచిన మన ఈ జీవితాలు ఇంక కడవరకూ ఏడుపులతోనే గడవవలసిందా?. మనం ఆనందంగా ఉండడం ఈ లోకానికి ఇష్టంలేదు కాబోలు మరి!...ఆఖరికి మా అమ్మకు కూడా ఇష్టంలేదు! !...నిన్ను విడిచేసి మరో వివాహం చేసుకోమని మా అమ్మ నాకు రోజూ బోధపరుస్తున్నాది. నీకూ వెంకయ్యకొడుకుకూ సంబంధం ఉన్నదని నాతో చెపుతూన్నది. కావలిస్తే వెంకయ్య కొడుకు చేతే చెప్పిస్తానంటున్నాది. ఆ కపటనాటకం అంతా నాకు తెలుసు!—'నా కేబుజావులూ నా ఖ్యాలూ అక్కర్లేదు. మా కాపురం ఇలా ఉండనీయమ్మా!—ఒక వేళ కామినిని విడిచిపెట్టేసినా మరొకరిని వివాహం చేసుకుంటానను కుంటున్నావేమిటమ్మా?!... అది మాత్రం కల్ల." అని మా అమ్మకు ఖచ్చితమయిన నా అభిప్రాయాన్ని తెలియజేసేను. దాంతో మా అమ్మకు నా మీద కోపం వచ్చింది. నాతో రెండు రోజులయి మాట్లాడలేదు. మా అమ్మ పిచ్చిగానీ, ఎందుకలా అనవసరంగా బాధపడడం?లోకులేవో పేలుతున్నారని ఇంత ఘోరానికి ఒడికట్టడం మంచి దనేనా? ఎంత తల్లి అయినప్పటికీ ఈ విషయంలో ఆమె మాట వినను. కామినీ!...నా హృదయ కుసుమమయిన నిన్ను విడిచిపెట్టేస్తానని బెంగపెట్టుకుంటున్నావుగదూ?...అలా మాత్రం బెంగపెట్టుకోకు. నాలో ప్రాణం ఉన్నంతవరకూ నిన్ను విడిచిపెట్టను. సరే గానీ, ఇవాళ మందు త్రాగలేదుకదూ?!...పాడు మందు జబ్బు నిన్నా వేశించింతేమిటి?..." అని రాత ఆపి, ఆ కాయితం కామిని చేతికిచ్చి, అలమర తెరచేడు మందుసీసాకోసం!

* * *

ఆ రోజున కామినికి జబ్బు హెచ్చయింది!—మాటిమాటికీ తెలివి తప్పిపోవడం మొదలు పెట్టింది. ఏవేవో అస్పష్టమయిన పరాకుమాటలు ఆడడం మొదలు పెట్టింది!—రామం హృదయం భయంతో దడదడకొట్టుకోడం మొదలు పెట్టింది—డాక్టరు కాస్లు కట్టుకున్నాడు.

కామాక్షమ్మకూడా ఆమె జబ్బుగురించి తగు శ్రద్ధ తీసుకుంటున్నట్లు నటించింది! కానీ ఆమె తలపెట్టిన ఘోరంగురించి ఏ ఒక్కరికీ తెలీదు. డాక్టరికి మాత్రం తెలుసు! ఏ తప్పూ చేయని కామిని విషయంలో అంత ఘోరం చేయడం న్యాయమయిన పనేనా అని ఆమెకు ఓ రకమయిన భీతి, ఆందోళనలు కలుగక పోలేదు!!—కానీ,

"కారుణ్యం వహించకు. పశ్చాత్తాపాన్ని పొందుతావు. జీవితాంతం వరకూ దుఃఖాన్నే అనుభవిస్తావు. నీవు చేయదలుచుకున్న కార్యమేదో త్వరగా చేయి. గతించినది మరచిపో!...నిన్నెవరో అన్యాయం చేసేరని భావించుకొని ఈ పని చేయ్!" అని ఆమె మనస్సు హెచ్చరించింది. ఆమెకూ ఆత్మ అంటూ ఓటుంది. ఆమె ఆత్మపై ఆమెకే మాత్రం అధికారం లేదు-"నువ్వే ఈ ఘోరం చేసినట్లయితే, నీ జీవితాంతంవరకూ, నీ హృదయానికి దుఃఖాన్ని కవచంగా తొడుగుతాను. బాధపడతావు!!" అని ఆత్మ హెచ్చరించింది—

కానీ ఆమె మానసిక బలం ముందు ఆత్మబలం పరాభవింపబడింది! ఫలితంగా కామాక్షమ్మ చెప్పినట్లూ డాక్టరు కామినికి 'స్లోపాయిజన్' ఇచ్చేసేడు.

ఈ విషయాన్ని ఆ అమాయకులయిన రామం గానీ, కామిని గానీ కనుక్కోలేకపోయేరు.

టెలిగ్రాములు అందుకున్న తరువాత కామిని తల్లిదండ్రులూ వాళ్లూ వచ్చేరు.


ఆఖరిరోజున కామిని భర్తతో అంది. "మీ అమ్మగారు ఎంత చెప్పినా విడాకులు ఇచ్చేరు కారు నాకు!...కానీ ఈ వాడు నేనే మీకు విడాకులు ఇచ్చి వెళ్లి...పో.. తు...న్నాను." అని కళ్లు మూసుకుంది కామిని.

అంతా ఒక్కమారు గొల్లుమన్నారు!... కామాక్షమ్మకూడా ఏడ్చింది. కామిని చచ్చిపోయిందనే విచారం చేతకాదు. కామిని గురించి కొడుకంతలా ఏడుస్తున్నందుకు.

* * * *

క్రొత్తపెళ్లి కూతురిపేరు 'లవంగి' తల్లి కోరు పడలేక రామం వివాహం చేసుకు

(38-వ పేజీ- చూడండి)



"యూజినీ!" అన్నాడు ఆంఢ్రీ తెల్లబోయి.

లూయీ బిగ్గరగా కేకలు వెయ్య నారంభించింది.

ఆంఢ్రీ మోకరిల్లి యువతు లిద్దరినీ బ్రతిమాలుకున్నాడు "నన్ను రక్షించండి. పోలీసులు వెంటాడుతున్నారు. నన్ను పోలీసులి కొప్పగించకండి."

"అయితే వచ్చిన దారినే వెళ్లిపో. వెంటనే వెళ్లిపో" అంది యూజినీ. "పొగ గొట్టంలోంచి వెళ్లిపో, నిన్ను ఒప్పగించం."

"అడుగో! అక్కడున్నాడు" అన్నాడొక పోలీసు తలుపు సందులోనుంచి చూసి. ఒక్క దెబ్బతో తలుపులు ఊడివచ్చాయి. ఆంఢ్రీ గదిలో అటూ ఇటూ పరుగులెత్తాడు. కత్తిదూసి చేతపట్టుకున్నాడు. "పారిపో" అంది లూయీ. "లేకపోతే కత్తితో పొడుచుకో" అంది యూజినీ.

"ఏమిటి? కత్తితో పొడుచుకోనా?" అన్నాడు ఆంఢ్రీ నిలబడిపోయి. "ఎందుకు పొడుచుకోవాలి?"

"లేకపోతే పోలీసులే నిన్ను చంపుతారు" అంది యూజినీ.

పోలీసొకడు తుపాకి గురిపెట్టి వచ్చాడు. "అక్కర్లేదులే. నేనే లొంగిపోతున్నాను. తుపాకి దించు" అన్నాడు ఆంఢ్రీ. చేతులు రెండూ చాచాడు. చేతులపైన బేడీలు పడ్డాయి. "మీ నాన్నగారికి కబురేదైనా చెప్పాలా యూజినీడాంగ్లర్?" అన్నాడు వెటకారంగా.

యూజినీ చేతులలో ముఖం దాచుకుంది.

"అబ్బెబ్బే. నువ్వు సిగ్గుపడవలసిన అవసరం లేదు. కాస్తలో తప్పింది కాని లేకపోతే నేను నీ భర్త కావలసినవాడిని" అని యువతులిద్దరినీ వెక్కిరిస్తూ పోలీసుల వెంట నడిచి వెళ్లిపోయాడు ఆంఢ్రీ.

యువతులిద్దరూ తలుపులు మూసుకుని పక్కపై బోరగిల పడి ఏడ్వనారంభించారు.

మరునాడిద్దరూ బెల్జియం చేరుకున్నారు. ★

# విడాకులు

(14-వ పేజీ తరువాయి)

న్నాడే గానీ ఆమెతో సుఖించాలనే కోరిక అతనికి రవ్వంతయినా లేదు!... లవంగికి ఎప్పుడూ కనుమరుగుగా ఉండడం అలవాటు చేసుకున్నాడు. క్రొత్తభార్యని చూడ్డానికే అసహ్యించుకొనేవాడు.

ఏ లోపమూ లేని చక్కని చుక్క అయిన లవంగి అంటే ఎంతో అభిమానం కామాక్షమ్మకు. ఆమెకు అభిమానం ఉంటేమాత్రం ఏంలాభం?!... కొడుకుయొక్క ప్రవర్తన చూచి ఎంతయినా అసహ్యించుకుంది— "చూడునాయినా! చచ్చినదానికోసం అలా విచారిస్తే ఏంలాభం"... అందులోకీ ఆ పోకిరీముండ కోసమా ఆ విచారం?!... మంచిలక్షణమయిన పిల్లరా లవంగి!" అని ఎన్నోసార్లు చెప్పింది కొడుక్కి.

కానీ ఏంలాభం?... తన హృదయం తన చేతిలో ఉంటేగా లవంగిని ప్రేమించడానికి? అది ఏనాడో కామిని దొంగిలించేసింది!... అలా ఆనక్షత్రాలవేపు చూస్తూ కన్నీళ్లు కార్చడం ఓరకమయిన అలవాటయింది రామానికి—

లవంగి, డబ్బునుచూసి రామాన్ని పెళ్లాడ నిచ్ఛగించిందే కానీ వేరుకాదు!— కామినివిషయంలో అబద్ధమయినా, లవంగి విషయం చెప్పవలసొచ్చినప్పుడు, పోరిగింటి వెంకయ్యకొడుకుతో నిజంగా సంబంధముంది లవంగికి.

ఇప్పుడూ లోకులు విమర్శిస్తున్నారు! కామినివిషయంలో కపటనాటకం వేయించిన కామాక్షి హృదయం, అది తన అభిమానురాలయిన లవంగివిషయంలో నిజమయినప్పుడు ఎలాగుంటుందో!!!...

లోకులు భరించ శక్యంగాని కూతలు కూయడం మొదలుపెడుతున్నారు— మొదటి కోడలిని మించిపోయిందీ రెండో కోడలు!—ఇంతకీ ఈ మూగాడిని చూసి పెళ్లాడుతున్నారేమిటి? డబ్బుని చూచిగాని!..." అని ఘాటుగా విమర్శించడం మొదలెట్టేరు.

ఈమారు రాముడే, లవంగికి విడాకులు ఇవ్వడానికి సిద్ధపడ్డాడు!!!...


ఆ మాతృశ్రీ హృదయం చెక్కలయింది. ★


## నిజమైన స్విస్ వాచీలు

ఒక్కొక్కటి 10 యేండ్లు గ్యారంటీ.





4 జూయల్సు క్రోం రు 16 సుపీరియర్ రు 18
.. సెంటర్ సెకండ్ రు 20 రోల్డుగోల్డు రు 22
15 జూ॥ వాటర్ ప్రూఫ్ రు 60 రోల్డుగోల్డు రు 70




5 జూయల్సు క్రోం రు 30 రోల్డుగోల్డు రు 33
15 జూ॥ రోల్డుగోల్డు రు 45 సుపీరియర్ రు 48




5 జూయల్సు క్రోం రు 22 రోల్డుగోల్డు రు 25
15 .. క్రోం రు 40 రోల్డుగోల్డు రు 48
ఆర్మీ పాకెట్ వాచ్ రు 12 సుపీరియర్ రు 16



51 మాండ్ గోల్డుకాప్ ఫౌం సుపీరియర్ రు 9
పోస్టేజి ప్యాకింగు రు 1/- అదనం.

MODELPENSUPPLIERS,
Post Box 6772, Calcutta-7


# గుణాఢ్యుడు

(35-వ పేజీ తరువాయి)

తమ ఆహారాలను కూడా మాని శక్తిచే అంతటి మహాకావ్యాన్ని వ్రాయగలిగానని ఇప్పటికి ఆరు లక్షలశ్లోకాలు అగ్గిపాలైతే ఇంకో లక్షశ్లోకాలు మిగిలాయని వివరించాడు. రాజు తన అవివేకానికి నొచ్చుకొని కవిని క్షమార్పణ కోరాడు. కవీశ్వరుడు ఆ లక్షశ్లోక పరిమితమైన గ్రంథాన్ని రాజునకు సమర్పించి అగ్నిజ్వాలలకు తన్ను తాను బలిచేసుకున్నాడు.

ఇట్లు నశించగా మిగిలిన గ్రంథాన్ని ముగ్ధుకవులు సంస్కృతంలోకి మార్చివ్రాశారు. బృహత్కథ అంతా అనేక కథలపుట్ట. ఆకథలు బాలురైన మీకు అమందానందాన్ని ఈయగలిగినవి.

కావున బాలల్లారా! తొలిసారిగా మీకు పనికివచ్చే పుస్తకాన్ని వ్రాసిన మహాకవి గుణాఢ్యుడు. ఆపేరు మరువకండి! ★